# మిత్ర ఫౌండేషన్ చేయూత...

- విద్యార్థుల ప్రోత్సాహక కార్యక్రమం
- మూడు లక్షల రూపాయల బహుమతులు



4

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
బుధవారం 19 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## అట్టహాసంగా ప్రారంభమైన

# స్టేజ్ 5 జేసిబి

- ఎంజీబీ మోటార్స్ ఆద్వర్యంలో గ్రాండ్ లాంచింగ్
- ఖమ్మం శ్రీ శ్రీ హొటల్లో వందలాది మంది రైతుల సమక్షంలో ఓపెనింగ్
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంజీబీ మోటార్స్ ప్రతినిధులు





వనం నాగయ్య కెరటం న్యూస్

1945లో ఇంగ్లాండ్ దేశంలో పుట్టి తన ప్రస్తానాన్ని ప్రారంభించుకుని... అంచలంచలుగా ఆకాశమంత ఎత్తుకు ఎదిగి.. ప్రపంచవ్యాప్తంగా 23 ప్లాంట్లతో, 770 డీలర్లతో, 220 అవుట్ లెట్స్‌తో, 150 దేశాల్లో, 12,000 మంది ఉద్యోగులతో విరాజిల్లుతున్న జేసిబి సంస్థ తాజాగా తన అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో భారతదేశంలో రూపొంది ంచిన సీఈ 5, స్టేజ్ 5 బ్యాక్ హొ లోడర్ జేసిబిని ఖమ్మంలోని శ్రీ శ్రీ హొటల్లో వందలాది మంది రైతుల సమక్షంలో గ్రాండ్‌గా లాంచ్‌అయింది. ఈ కార్యక్రమానికి ఎంజిబి మోటార్స్ సీఈవో అతుల్ నర్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## బాల రచయిత్రి ప్రతిభ

- కథాచంద్రిక”పుస్తకావిష్కరణ

4




## రైతు బంధు పథకం.. అన్నదాతలకు వరం...

- ఖమ్మం ఏఎంసీ చైర్మన్

3



## మహిళా బిల్లుతో పాటు ఓబీసీ రిజర్వేషన్లు అమలు చెయ్యాలి

- ఢిల్లీలో బీసీ మహిళా సదస్సులో ఎంపీ వద్దిరాజు డిమాండ్

2



## మధ్యగేట్ ప్రాంతంలో ఆర్‌యుబి నిర్మించాలి

- త్రి టౌన్ పరిరక్షణ కమిటీ
- రైల్వే చీఫ్ ఇంజనీర్ రామారావుకి వినతి
- గాంధీ-చౌక్ బడ్జెట్ హొటల్ నుండి మధ్యగేట్ వరకు ర్యాలీ

4



## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు







**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీదా మస్తాన్ రావు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారుల కు తమ ఆశీస్సులు అందజేశారు. కేంద్ర మంత్రి చౌహాన్ కుమారు ల వివాహ రిసెప్షన్ ఢిల్లీలోని ఎయిర్ ఫోర్స్ సుబ్రతో గార్డెన్స్ లో మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ లు రవిచంద్ర, మస్తాన్ రావులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు హాజరై పుష్పగుచ్ఛాలిచ్చి,అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు, కేంద్ర మంత్రి చౌహాన్, వారి కుటుంబ సభ్యులు,బంధువులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు ఎంపీ వద్దిరాజు పరామర్శ



**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఆర్. కృష్ణయ్య, బీదా మస్తాన్ రావులు ఇటీవల తన తండ్రిని కోల్పోయిన కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ శాఖల మంత్రి భూపేందర్ యాదవ్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.భూపేందర్ యాదవ్ తండ్రి బాబు కదమ్ సింగ్ యాదవ్ తన 92వ ఏటా ఈనెల 15వతేదీన మృతి చెందారు.ఎంపీలు రవిచంద్ర, కృష్ణయ్య, మస్తాన్ రావులు హర్యానాలోని జమాల్ పూర్ వెళ్లి బాబా కదమ్ సింగ్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితర ప్రముఖులు ఉన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన

# స్టేజ్ 5 జేసిబి

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన మాట్లాడుతూ... భారత దేశంలో 1979లో జేసిబి సగర్వంగా అడుగుపెట్టిందని ఇండియా మొత్తంలో ఆరు నిర్మాణ కేంద్రాలు, ఢిల్లీ, జైపూర్, వడోదర, పూణే, తదితర ప్రాంతాల్లో డిజైన్ సెంటర్లు కలిగి ఉన్నాయని అన్నారు. ఇండియాలో 60 రకాల జేసీబీ ఉత్పత్తులను కలిగి ఉందనీ, ఇవన్నీ తొమ్మిది రకాల కేటగిరిలో జేసిబి లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటివరకు అతి తక్కువ కాలంలో ఐదు లక్షల మిషన్లను సేల్స్ చేసిన రికార్డు ఎం జి బి మోటార్స్ కే దక్కిందన్నారు. స్టేజ్ 5 జెసిబి లో ఇంధన వినియోగంలో 15శాతం ఆదా, అతి తక్కువ ఖర్చు పనితీరులో, అత్యుత్తమ నాణ్యత, సురక్షితమైన ఆపరేటింగ్, స్టేట్ 5 జేసిబి లో ఉన్న గొప్పతనం అన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో, ఏపీలోని కర్నూలు జిల్లాలో జెసిబి ఎంజిబి సంస్థ తమ కార్యకలాపాలు కొనసాగుతుందన్నారు. మేడిన్ ఇండియా గా ఉన్న స్టేజ్ 5 బ్యాక్ హెూ లోడర్ కు మంచి స్పందన వస్తుందనీ, మార్కెట్లో మంచి





డిమాండ్ ఉందన్నారు. డీజిల్ తో నడవడంతో పాటు డెఫ్ ఆయిల్ యాడ్ బ్లూ అయిల్ లేకుండా డిఓసి, డిపిఎఫ్, సాంకేతికతతో స్టేజ్ 5 మిషన్ నిర్మాణం జరిగిందన్నారు. స్పెషల్



ఫీచర్ గా రిమోట్ డయాగ్నస్టిక్స్ తో మిషన్ దగ్గరకు వెళ్లకుండానే జేసీబీ యజమానులు జెసిబి మిషన్ హెల్త్ కండిషన్ ఖరారు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సేల్స్ మేనేజర్ జెసిబి ఇండియా లిమిటెడ్ కు చెందిన రాజశేఖర్ వర్మ, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ వంశీకృష్ణారెడ్డి, సర్వీస్ రీజినల్ సేల్స్ మేనేజర్ ప్రభు, టెరిటరీ సర్వీస్ మేనేజర్ నరేష్ బాబు, ఎం జి బి మోటార్స్ కు చెందిన సర్వీస్ జనరల్ మేనేజర్ కాశి శ్రీనివాసరావు, మార్కెటింగ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల సీనియర్ మేనేజర్ పి శ్రీకాంత్ రెడ్డి, సర్వీస్ మేనేజర్ సతీష్ కుమార్, విజయేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుతో పాటు ఓబీసీ రిజర్వేషన్లు అమలు చెయ్యాలి

- **ఢిల్లీలో బీసీ మహిళా సదస్సులో ఎంపీ వద్దిరాజు డిమాండ్**

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

చట్టసభల్లో మహిళలతో పాటుగా ఓబీసీ రిజర్వేషన్స్ అమలు చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ అమలు బిల్లు పార్లమెంట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేస్తూ, ఇందులో ఓబీసీ మహిళల కూడా న్యాయమైన వాటా కల్పించాల్సిందే నన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో మహిళా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో సహచర సభ్యులు కృష్ణయ్య, బీదా మస్తాన్ రావు తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే మహిళలు, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేయించి కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన విషయాన్ని ప్రస్తావించారు.జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు, వారిలో సగాని కంటే కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్న ఓబీసీ మహిళలకు





రిజర్వేషన్స్ అమలు చేయాలనడం న్యాయమైన, ధర్మమైన కోరిక అని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్స్ అమలు కావాలంటే ఓబీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప జేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు దేశవ్యాప్తంగా జనాభాతో పాటుగా కులగణన, నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఓబీసీలు, అందులోని మహిళలకు రిజర్వేషన్స్ కల్పించే విషయంలో పార్లమెంట్ లోపల, బయట బీఆర్ఎస్ అండగా ఉంటుందని, సంపూర్ణ మద్దతు నిస్తుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు. భవిష్యత్ లో ఈ రిజర్వేషన్స్ అమలు కావడం తథ్యమని ఎంపీ రవిచంద్ర ఆశాభావం వ్యక్తం చేస్తూ, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు గాను మన పిల్లల్ని బాగా చదివించాలని, వ్యాపార రంగంలో ప్రవేశించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపీ వద్దిరాజు బీసీలకు పిలుపునిచ్చారు. పలు రాష్ట్రాలకు చెందిన మహిళా ప్రముఖులు హాజరైన ఈ సదస్సులో అరుణక్క, జయంతి, రాజ్యలక్ష్మీ తదితరులు ప్రసంగించారు.

# బీసీ బిల్లుకు మద్దతు పట్ల ఎంపీ వద్దిరాజు హర్షం

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

బీసీ రిజర్వేషన్స్ బిల్లుకు శాసనసభ, శాసనమండలిలు ఆమోదం తెల్పడాన్ని స్వాగతిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఇది పార్లమెంటులో కూడా ఆమోదం పొంది చట్టంగా రూపుదాల్చే వరకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనే తీసుకోవలసి ఉంటుందన్నారు. ఈ విషయంలో అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకెళ్లి పార్లమెంటులో ప్రవేశపెట్టేలా, అది ఆమోదం పొందేవిధంగా కాంగ్రెస్ చిత్తశుద్ధితో కొట్లాడితే రాజ్యసభలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే మహిళలు, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పనకు అసెంబ్లీలో తీర్మానాలు చేయించి కేంద్ర ప్రభుత్వానికి అందజేయడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అలాగే, ప్రధాని నరేంద్రమోడీని



కేసీఆర్, బీఆర్ఎస్ ఎంపీలు కలిసి వినతిపత్రాలు సమర్పించారన్నారు. కామారెడ్డి బహిరంగ సభలో ప్రజలకిచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్స్ చట్టంగా రూపుదాల్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగానే విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలు, కాంట్రాక్ట్ పనులతో పాటు ఇతర అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని ఎంపీ వద్దిరాజు కోరారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల బీసీల గురించి మాట్లాడుతున్నారని, బీసీని సీఏంను చేస్తామని బీజేపీ చెబుతుండడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేస్తూ బీసీల పట్ల ఈ రెండు జాతీయ పార్టీలకు ఉన్న చిత్తశుద్ధి ఏ పాటితో దీంతో తేలిపోతుందన్నారు. అదేవిధంగా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, చట్టసభలలో మహిళలతో పాటు ఓబీసీలకు కూడా 33శాతం రిజర్వేషన్స్ సాధనకు కాంగ్రెస్ పోరాడితే తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు.మహాత్మా జ్యోతిభాపూలే పేరుతో మీద బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తూ, ఇందుకు ఏటా 20 వేల కోట్లు కేటాయించాలని,ఏంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఎంపీ రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతు బంధు పథకం.. అన్నదాతలకు వరం...

- ఖమ్మం ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రైతు బంధుపథకం అన్నదాతలకు వరం అని అన్నారు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు అన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీలో రైతు బంధు పథకము నుండి 5 మంది రైతులకు ఒక్కొక్కరికి రెండు లక్షలు రూపాయల రుణం చెక్కులు చైర్మన్ వై హనుమంత రావు మరియు పాలకవర్గ సభ్యులు బోజెడ్ల సత్యనారాయణ, వెలిగండ్ల బాబు రావు, లతీఫ్, రమేష్ అందజేశారు సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ.. మార్కెట్ ధర తక్కువగా ఉన్నప్పుడు పంటలు అమ్ముకొని నష్టపోకుండా కొంతకాలం తమ యొక్క సరుకులను మార్కెట్ కమిటీ గోదాములు / సిడబ్ల్యూసి గోదాము శీతల గిడ్డంగులలో నిలువ ఉంచి ఆశించిన ధర వచ్చినప్పుడు అమ్ముకొని లాభం పొందవచ్చని అన్నారు. రైతులు తమ సరుకును నిల్వ ఉంచుకొని రైతు బంధు పథకం కింద రుణం పొందవచ్చని అన్నారు. రైతు బంధు పథకం



క్రింద రుణం పొందవలెనంటే ముందుగా రైతు బంధు కార్డును పొందవలయును. అందుకు రైతు యొక్క పాసు పుస్తకము జిరాక్స్ పై గ్రామ కార్యదర్శి/ తహశీల్దారు సంతకముతో రెండు ఫోటోలు దరఖాస్తు ద్వారా సమర్పించి, సంబంధిత మార్కెట్ కమిటీ కార్యాలయము నుండి కార్డును పొందవలయును. ఒకసారి పొందిన రైతు బంధు కార్డు (5) సంవత్సరముల వరకు చెల్లుతుందన్నారు. ఈ పథకం కింద పంటను కుదువపెట్టే (ప్లెడ్జ్) సరుకు విలువైన 75% లేదా రూ? 2,00,000/- వరకు మించకుండా ఏది తక్కువ అయిన అట్టి రొక్కమును రుణముగా పొందవచ్చును. ఇట్టి పొందిన రుణముపై 6 నెలలు (180 రోజులు) వరకు ఎలాంటి వడ్డీ ఉండదు. ఇట్టి పొందిన రుణముపై (181) రోజుల నుండి (270) రోజుల వరకు సాధారణ వడ్డీ 12శాతం చొప్పున చెల్లించవలసి ఉంటుంది. రైతు సోదరులు పైన తెలిపిన రోజులలో రుణమును చెల్లించి సరుకును తీసుకెళ్ళవలెను. లేని ఎడల అట్టి సరుకును బహిరంగ వేలము ద్వారా విక్రయించి రుణమునకు సంబంధించిన బకాయిలను రాబట్టుకొని, మిగులు సొమ్మును రైతునకు తిరిగి చెల్లించడం జరుగుతుంది. నిలువ చేసిన సరుకుకు భద్రత మరియు భీమా సౌకర్యం ఉందని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రెండోవ రోజు సమ్మె

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ డైలి వేజ్ వర్కర్ల యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెండొవ రోజు సమ్మె. సమ్మె శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బలుగూరు మదు సందర్శించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం డైలీ వేజ్ వర్కర్ల తో వెట్టి చాకిరి చేయించు కొంటుంది న్నారు. వారి కనీస వేతనాలు ఇవ్వకపోగా ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు తగ్గించడం చాలా సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని డైలీ వేజ్ వర్కర్ల నాయకులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించా




లని డిమాండ్ చేశారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు గొర్రెల మేకల పెంపకం దారులు సంఘం జిల్లా నాయకులు దనియాకుల రామయ్య పాల్గొన్నారు.వారికి సంపూర్ణ సంఘీభావం మద్దతు తెలియజేశారు . సమ్మె లో పాల్గొన్న వర్కర్స్ సూర్య కళ్యాణి భద్రమ్మ బుచ్చమ్మ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సభకు తరలిరండి, దొండపాటి



తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి

రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20 తారీకు గురువారం వైరా కమ్మవారి కళ్యాణమండపం లో జరిగే తెలంగాణ రాష్ట్ర సంఘం ఖమ్మం జిల్లా 21వ మహాసభకు పెద్ద ఎత్తున రైతులు రైతులు కదిలి తరలిరావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు మంగళవారం పినపాక గ్రామంలో తమ్మారపు వెంకటేశ్వర్లు అధ్యక్ష జరిగిన తల్లాడ మండలం రైతు సంఘం మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు పంటకు మద్దతు ధర గ్యారెంటీ రుణమాఫీ చట్టం అమలు చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సును అమలు చేయాలని పలు డిమాండ్ల తో జిల్లా రైతు సంఘం మహాసభ వైరాలో జరుగుతుందని వారు పేర్కొన్నారు రైతులలో చైతన్యం కలిగించి వ్యవసాయం పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు మొక్కజొన్న పంటను ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు వైరాలో జరిగే జిల్లా రైతు మహాసభకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఐశ్య పద్మ రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు రాష్ట్ర జిల్లా నాయకులు ఈ మహాసభలో పాల్గొంటున్నారని వారు పేర్కొన్నారు ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు సిపిఐ జిల్లా నాయకులు మద్దోజు శ్రావణ్ కుమార్ సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ రాయప్ప పఠాన్ ఖాన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు ఈ మహాసభలో తల్లాడ మండల రైతు సంఘం అధ్యక్షులుగా తమ్మర పు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా నల్లమోతు నరసింహారావుతో పాటు ఐదుగురిని కమిటీ సభ్యులుగా మహాసభలు ఎన్నుకున్నారు

## టీఈఎస్ ఎస్ ఏ ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ ఎకనామిక్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్స్ అసోసియేషన్ టీఎన్జీవోస్ యూనియన్ కు అనుబంధంగా మంగళవారం టీఈఎస్ ఎస్ ఏ ఫోరం ఎన్నిక జరిగింది. టిఎన్జీవోస్ యూనియన్ పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల్ల శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఏకగ్రీవంగా ఫోరమ్ ను ప్రణాళిక శాఖ ఉద్యోగులు ఎన్నుకున్నారు. టెస్సా ఫోరం అధ్యక్షుడు గా వి.సుమన్, కార్యదర్శి గా ఎన్. తిరుపతి రావు కోశాధికారిగా డి.వి.సాయి కుమార్, ఉపాధ్యక్షులు గా కె.శ్రీనివాస రెడ్డి, ఎమ్. కిష్టయ్య, కె.మధు, సహాయ కార్యదర్శి గా పి.మౌనిక, ఆర్గనైజింగ్ సెక్రటరి గా ఎమ్ .డి. జోహిందర్ సాహబ్ , పబ్లిసిటీ సెక్రటరీ గా ఎన్.స్పందన, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గా పి.రామకృష్ణ, బి.స్వాతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ నూతన కమిటీ కి అభినందనలు తెలియజేశారు. టీజీఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక ప్రకటించారని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ యూనియన్ శాయశక్తుల కృషి చేస్తుందని హామీని ఇచ్చారు.

# మధ్యగేట్ ప్రాంతంలో ఆర్‌యుబి నిర్మించాలి

- త్రి టౌన్ పరిరక్షణ కమిటీ
- రైల్వే చీఫ్ ఇంజనీర్ రామారావుకి వినతి
- గాంధీచౌక్ బడ్జెట్ హెూటల్ నుండి మధ్యగెట్ వరకు ర్యాలీ





**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నడి బొడ్డున కమాన్ బజార్, గాంధీచౌక్ మధ్యలో ఉన్న రైల్వే మధ్య గేట్ ప్రాంతంలో ఆర్ఓబి, ఆర్‌యుబిని నిర్మించాలని త్రి టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆర్జేసీ క్రిష్ణ, అధ్యక్షులు సన్నే ఉదయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తోలుత గాంధీచౌక్ లోని బడ్జెట్ హెూటల్ నుండి వివిధ రాజకీయ, వర్తక, వాణిజ్య ప్రముఖులు ర్యాలీగా వెళ్ళి మధ్య గేటు ప్రాంతంలో రైల్వే మూడో నిర్మాణ పనులు పరిశీలిస్తున్న చీఫ్ ఇంజనీర్ రామారావుని కలిసి అక్కడి సమస్యను వివరించి వినతిపత్రం అందించారు.. ఈ సందర్భంగా కన్వీనర్ ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం 1టౌన్ కమాన్ బజార్, కాస్పబజార్ నుండి త్రి టౌన్ ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న రైల్వే మధ్యగేట్ ద్వారా రోజుకు వేల మంది ప్రయాణిస్తుంటారని అలాంటి ప్రాంతంలో బ్రిడ్జిని నిర్మించాల్సి ఉండగా ఉన్న రైల్వే గేట్‌ను కూడా మూసి వేస్తారన్న ఆరోపణలు ఉన్నాయని ఆయన అన్నారు.. సన్నే ఉదయ్ ప్రతాప్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మధ్య గేటుకు రెంపు వైపుల వ్యాపార సముదాయల ఉండటం వాటిపై వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, రైల్వే అధికారులు స్పందించి మధ్య గేటు ప్రాంతంలో ఇక్కడ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ మధ్య గెట్ ని ముసివేయటం వల్ల కమాన్ బజార్, గాంధీచౌక్ ప్రాంతంలోని వ్యాపార సముదాయాలపై ఆధారపడి వందల మంది హమాలీ కార్మికులు నిత్యం మధ్యగెట్ నుండి చిన్న, చిన్న ట్రాలీలు, ఆటోలు, తోపుడు బండ్లపై సరుకులు రవాణా చేసుకుంటూ జీవనం సాగిస్తుంటే ఒక్కసారిగా రైల్వే అధికారులు మధ్యగెట్ ముసివేయటంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు..సీపీఐ త్రి టౌన్ కార్యదర్శి నూనె శశిధర్ మాట్లాడుతూ రైల్వే అధికారులు మూడోలైన్ నిర్మాణం పేరుతొ మధ్యగెట్ ను ముసివేయటం వల్ల వన్ టౌన్, త్రి టౌన్ ప్రాంత ప్రజలకు వారధిగా ఉన్న గెట్ ముసివేయటం తగదని అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మధ్యగెట్ ప్రాంతంలో ఆయుబీ, ఆర్ఓబీ నిర్మాణం చెపట్టి ఈ రెండు ప్రాంతాల్లోన్ని వర్తక, వాణిజ్య వ్యాపారులు, కార్మికులు, చిరుద్యోగులు కోరుతున్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నేతలు, సిపిఎం, సీపీఐ, బీజేపీ, టీడీపీ పార్టీల నేతలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతలు పాల్గొన్నారు.

## జీవో 64 ను రద్దు చేయాలి

- గెజిట్ ప్రకారమే ప్రతి నెల 26 వేల వేతనం ఇవ్వాలి



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు వేతనాలు తగ్గించే జీవో 64 ను వెంటనే ప్రభుత్వం రద్దు చేసి గెజెట్ ప్రకారమే కనీసం 26 వేల రూపాయలు వేతనం చెల్లించి డైలీ వేజ్ వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి కార్మికులను పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ గిరిజన సంఘం(TGS) జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గతంలో 26 వేల రూపాయలు వేతనం ఇచ్చేదాన్ని కాదని జిఓ 64 ప్రకారం 11 వేల రూపాయలు వేతనం ఇస్తామంటే ఎలా కుదురుతుంది అని ప్రభుత్వానికి ప్రశ్నించారు. గతంలో రోజుకి 870 రూపాయలు చొప్పున ఇచ్చే వేతనాన్ని ఇప్పుడు రోజుకి 390 కి కుదించడం కార్మికుల శ్రమ దోపిడిని గురి చేయడమే అవుతుందని న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్పందించి హాస్టల్‌లో పనిచేస్తున్న పేద గిరిజన కార్మికులకు న్యాయం చేసే విధంగా ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం స్పందించక పోతే సమ్మెలో ఉన్న డైలీ వేస్ కార్మికులతో కలిసి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే గిరిజన సంక్షేమ శాఖ ఉందని వెంటనే ముఖ్యమంత్రి స్పందించి డైలీ వేజ్ వర్కర్ యూనియన్ నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు. గిరిజన శాసనసభ్యులు ఈ సమస్యపై స్పందించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

- పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు భేష్
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి. నరసింహారావు




**ఎర్రుపాలెం, కెరటం న్యూస్**

ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని, పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి. నరసింహారావు అన్నారు. మంగళవారం నాడు మామునూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి. శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరసింహారావు మండల విద్యాధికారి మురళీమోహనరావు సంయుక్తంగా పంపిణీ చేసారు.ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషిచేస్తున్న పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ రెండు సంవత్సరాలుగా ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించడం, నగదు బహుమతులు ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం ఉపాధ్యాయులు, విద్యార్థులు గుర్తించి, ప్రోత్సహించాలని మండల విద్యాధికారి మురళీమోహన్ రావు కోరారు. ఈకార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరక్టర్ జి. బాబూరావు, మాజీసర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకమ్మ, పుల్లయ్య, జమలయ్య, బాబీ, లక్ష్మి, శంకరయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాల రచయిత్రి ప్రతిభ

- కథాచంద్రిక"పుస్తకావిష్కరణ




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**




మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్సీ కాలనీ, ఖమ్మం నందు బాల రచయిత్రి కొల్లిచంద్రిక రాసిన కథల సంపుటి "కథా చంద్రిక" పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మువ్వ శ్రీనివాసరావు, కవి, రచయిత, విద్యావేత్త, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు, మాట్లాడుతూ కథలంటే మన జీవితం లోంచి చూసినవి, విన్నవి, గమనించినవి, రాయడమే అన్నారు. కథలు నైతిక విలువలు నేర్పుతాయని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయని, బాల్యదశలోనే కథలు చదవటం కాక, రాస్తున్న చంద్రికను, అందుకు ప్రేరణ కలిగించిన బాల సాహితీవేత్త కొండ్రు బ్రహ్మం ని అభినందించారు. మరొక ముఖ్య అతిథి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, డిప్యూటీ డైరెక్టర్, కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ, చిన్నారి చంద్రికను ఐదువేల రూపాయలతో సత్కరించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ హాస్టల్లో ఉంటూ ఈరోజు ఇంత మంచి పుస్తకాన్ని రచించడం పట్ల చిన్నారి చంద్రికను అభినందించారు. భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చంద్రిక రాసినా కథలు పుస్తక రూపంలోకి రావడానికి సహకరించిన, ప్రోత్సహించిన కొండ్రు బ్రహ్మం మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు గద్దపాటి శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎన్.విజయ, జి .వరలక్ష్మి, ఎం.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య, రాచమల్ల ఉపేందర్, షఫీ, వై వి సార్, హెచ్ఎం రాజేంద్రప్రసాద్, పుస్తక ప్రోత్సాహకులు, ప్రేరణ కలిగించిన కొండ్రు బ్రహ్మం పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ చేయూత...

- విద్యార్థుల ప్రోత్సాహక కార్యక్రమం
- మూడు లక్షల రూపాయల బహుమతులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగబోయే 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్స్‌లో అత్యంత ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు మిత్ర ఫౌండేషన్ అద్భుతమైన ప్రోత్సాహ కార్యక్రమాన్ని ప్రారంభించదలచినారు. ప్రతిభ చూపించిన విద్యార్థులను గౌరవిస్తూ: మొదటి స్థానం: రూ. 25,000 నగదు మరియు ల్యాప్‌టాప్, ద్వితీయ స్థానం: రూ. 25,000 నగదు, తృతీయ స్థానం: రూ. 15,000 నగదు, మరియు ఐదుగురు ప్రతిభావంతులకు: ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున రూ.50,000 నగదు బహుమతులు, మొత్తం బహుమతుల విలువ: రూ. 1,50,000. **ప్రత్యేక గిఫ్ట్:** ఈ ఐదుగురు ప్రతిభావంతులకు విమాన ప్రయాణంతో 3 రోజుల ఢిల్లీ యాత్ర-పార్లమెంట్ భవన్, రాష్ట్రపతి భవన్ సందర్శన అవకాశం కల్పించనున్నారు. తుమ్మల యుగంధర్ అదనపు ప్రోత్సాహంతో, ఈ ఐదుగురు విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో అడ్మిషన్ సదుపాయం కల్పించనున్నారు అని మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ గారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మిత్ర గ్రూప్ డైరెక్టర్స్ రంగా శ్రీనివాస్, చెరుకూరి యుగేందర్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, నాగసాయి గ్యాస్ నగేష్ మరియు మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు గారు పాల్గొన్నారు. ఈ ప్రోత్సాహక కార్యక్రమం విద్యార్థులకు గొప్ప అవకాశాన్ని అందించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుంది.